శ్రీ సత్యనారాయణ వ్రతకథ

[5 ఆశ్వాసముల పద్య కావ్యము]

కృతికర్త:

"కవిశేఖర", "దైవజ్ఞభూషణ",

ఓలేటి రామనాథశాస్త్రి

*

—: ప్రకాశకులు :—

చంద్రకళా జ్యోతిషాలయం

పురిటిపెంట – గజపతినగరం తపాలా

విశాఖ జిల్లా.

విజయ కార్తీకము

ఖరీదు రూ. [illegible]

ఓం నమో భగవతే శ్రీ సత్యాయ

శ్రీ సత్యనారాయణవ్రతకథ

ప్రథమాశ్వాసము

దైవప్రార్థనము

శ్రీ మదుమా కుమారుఁడు విశేషదయారస మానసుండు వి
ద్యామహితుండు భక్తహృదయాబ్జ విహారుఁడు సర్వకార్యముల్
క్షేమమొనర్చుకర్త మునిసేవితుఁ డాకరివక్త్రుఁ డెంతయుఁగా
మామక కావ్యకన్యకకు మాన్యతఁగూర్చి ప్రీతిల్ వెలార్చుతన్. 1

ఉ. విద్దెలకెల్ల తానకము ప్రేమకుపుట్టిల్లు శ్రీవిధాతకుఁగా
ముద్దులభార్య భక్తజనముల్ భజియించు సరస్వతమ్మ ఆ
పద్దళనున్నవారిని కృపారసమొల్కఁగ సాకుతల్లి దీ
వ్యద్దయ నాదువాక్కుల తియ్యందనముల్ చిలికించుగావుతఁగా. 2

గీ. కాళిదాసాది సంస్కృత కవులఁబొగడి
నన్నయేత్యాది కవులమన్ననలఁదేల్చి
ఆధునిక కవితతికి జోహారులొనర్చి
వ్రాయు దీకృతి సత్యనారాయణుకృప. 3

సీ. దండకదశకము పండితుల్ మెచ్చగా
వింపైనయటు రచియించినాడ
శతక శతకమును సంతరింపుచునుంటి
వ్రాయంగఁబడె పావుభాగమపుడె
జగతికథా సహస్రంబను పొత్తము
ముప్పాతికవపాలు పూర్తియయ్యె
శతమర్షణసగోత్ర సంజాతుడ నోలేటి
వంశాబ్ధిచంద్రుఁడ బ్రాహ్మణుఁడను

గీ. పురిటిపెంట నివాసుఁడ సహసమతిని
జ్యోతిష కవిత్వ సాముద్రికాదిశాస్త్ర
వేత్త - లక్ష్మీనారాయణ ప్రియసుతుఁడను
నవశశికళాపతిని రామనామకవిని. ౪

గీ. సుతలు నాకిద్ద రాఘవుఁ డుపరాకందు
తల్లి దండ్రులఁగొల్చు స్వాతంత్ర్యలక్ష్మి
మహితసద్గుణశీలి రామానుజుండు
అతివినయధర్మమూర్తి సత్యనారాయణుండు. ౫

—♦ కృ తి స మ ర్ప ణ ము ♦—

ఆ. శ్రీ మదన్నవరపురీవాస! సత్య నా
రాయణేశ! సజ్జనాళిపోష!
విగతదోష! సుజనవినుతసద్గుణభూష!
కృతికుమారినిత్తు పతివి కమ్ము.

ఉ. అన్నవరంబునందు సుజనాళికి వాంఛలుదీర్ప వేల్పవై
యున్న దయారసార్ద్ర! విభవోజ్జ్వలమానస! సత్యవల్లభా!
నిన్నుగురించి నీ కథని నిర్మలకావ్యము సంతరించి నీ
సన్నిధినుంచితిన్ గొనుము సంతసమంది మదీయసత్కృతిన్. 7

—♦ క థా ప్రా రం భ ము ♦—

కం. శ్రీ మహితము మునిహితమగు
నైమిశవనమందు తొల్లి నతులిడుచుముని
స్తోమము సూతుని బొడగని
కామిత మీడేర్చు శక్తి గలదెద్దియొకో! 8

గీ. సర్వరోగనివారిణి సకల వాంఛి
త ప్రదంబు — శ్రేష్ఠమగు వ్రతంబదేమి?
చెప్పవేయని తన్నుప్రశ్నింప శౌన
కాది మునులకు సూతుడిట్లనుచుఁ బలికె. 9

గీ. ఓయి మునులార! ఈ ప్రశ్న కుత్తరమ్ము
నారదుఁడు కోర శ్రీరమా నాయకుండు
పలికె నయ్యది మీకు చెప్పంగనుంటి
వినుఁడు స్థిరచిత్తులగుచు సంప్రీతితోడ. 10

కం. ఒక సమయమ్మునయోగి
ప్రకరమణి విరించికొడుకు పరుఁతరింపఁగా
సకలభువనములఁ దిరుగుచు
మకాము వేసెను ధరణికి మనుజులఁ జూడఁగా. 11

గీ. నారదుడు గాంచె భూలోక నరులనంత
పుట్టిచచ్చుచు — చచ్చుచుపుట్టుచుండి
పూర్వదుష్కర్మబాధలఁ బొందుచుండి
క్లేశముల జిక్కుకొనిదారి లేనివారి.

కం. కనుఁగొని నారదుఁ డప్పుడు
తనమదిలోనిట్టుదలచె—తపములవలనా?
ఘనమగు వ్రతములవలనా?
మనుజుల దుఃఖములు త్రెళ్లు మార్గమటంచున్. 13

గీ. విష్ణులోకముఁజేరి శ్రీవిభుని ధవళ
కాంతి గలవాని శంఖ చక్ర వనమాలఁ
దాల్చువానిని నాల్గుహస్తములవాని
దీన పరిపాలుఁ జూచి స్తుతింపఁదొడఁగె. 14

కం. శ్రీకృష్ణ! వాసుదేవ! హృ
షీకేశ! నృసింహ! విష్ణు శ్రీధర! ప్రద్యు
మ్నా! కేశవ! పురుషోత్తమ!
పాకారిప్రముఖవినుత! భక్తవినో 15

కం. సార కృపాంతః కరణా
వారణ పరితాపహరణ! స్వర్ణాభరణా!
దూరీకృత పాతకగణ
వారిజచరణా! ధురీణ! భక్తవినోదా. 16

కం. నిరతాశ్రిత పరిరక్షిత
పరమోత్సాహా, ఖగేంద్రవాహా, లక్ష్మీ
సురత కళామోహా, భా
స్వరమేఘ వినీలదేహ. భక్తవినోదా. 17

కం. పరిచిత సాగరబాలా,
చిరతర కరుణాలవాల, శ్రితమతిజాలా,
దురితాంబుద వాతూలా,
వర రత్నసువర్ణమాల, భక్తవినోదా. 18

కం. పారావారాగారా,
ఘోరాఘవిదూర, మౌనికులమందారా,
కారుణ్యామృత పూరా.
భారమెః నామనవి విన(గ—భక్తవినోదా. 19

కం. శ్రీపా, విదళిత సుజన వి
లాపా, కులదీప. గుణకలాపా, మధురా
లాపా, తూలీకృత ఘన
పాపా, కుసుమాస్త్రరూప, భక్తవినోదా. 20

గీ. ఆదిమధ్యాంతరహిత, మహానుభావ,
వర్ణనాతీత, నిఖిలభువనసురక్ష,
దివ్యరూప, నిర్గుణమూర్తి, దీనపాల,
కరివరద, నీకు నానమస్కారశతము. 21

గీ. అపుడు నారదస్తుతికి నారాయణుండు
మెచ్చి—నారదా! ఎందునిమిత్త మిట్లు
వచ్చితివి? నీ మనస్సులో వాంఛయెద్ది?
నేను నెరవేర్తునని హరి యానతిచ్చె! 22

సీ. భక్తవత్సల, రమావర, భూజనమ్ము నా
నా క్లేశములఁజిక్కి నాపచింప
తరముకానట్టి బాధలుపొంది బహుజన్మ
లెత్తుచున్నారు మీ రెద్దియైన
సరె యుపాయము సదయత తోఁదెల్పి
నను గృతార్థుని జేయుఁ డనఁగనపుడు
నారదా, తత్త్వవిశారదా, నీవు లో
కాను గ్రహమ్ము నన్నడిగినాఁడ

గీ. వగుట జనులు సంసారమను తెగులునుండి
విడువబడెడి యుపాయమ్ము నుడివెద విను—
స్వర్గభూలోకముల దుర్లభమ్ము నధిక
పుణ్యదమమగు వ్రతముఁగూర్చి బోధసేతు. 23

గీ. వత్స! సత్యనారాయణస్వామియొక్క
వ్రతము గలదొండు దాని శాస్త్రప్రకార
మెవ్వ రొనరించెదరొ! వారి కీధరిత్రి
నైహికాముష్మికసుఖంబు లవిలభించు, 24

చం. సిరికి మగండ! సత్కృపకుసింధువ! ఆవ్రతమెట్లుసేత? ఎ
వ్వరయిన సేసినారె? తగుపద్ధతు లెయ్యవి? తెల్పుమా సవి
స్తరముగ—విష్ణు విట్లని ముదంబునఁబల్కె నమస్తదుఃఖముల్
తొలఁగు ధనంబుగల్గును సుపుత్రజనిముంత్రు జయంబుగల్గెడిన్. 25

గీ. పరిధవిల్లు నైక్యత సతీపతులయందు
వంశవర్ధనమగు—దీని భక్తితోడ
మాఘ కార్తిక వైశాఖ మాసములను
శుభదినంబులఁ జేసినచో నిజంబు,

గీ. బీదతనము తొలంగును—విభవమబ్బు
యుద్ధమున కేగునెడ జయసిద్ధికలుగు
కీర్తి విస్తారమగు—మనఃక్లేశమడగు
భక్తిరంజిల్ల సత్యని వ్రతమొనర్ప. 27

గీ. నారదా, శక్తికొలది, ధనంబుకొద్ది
ప్రతినెలను ప్రతియేటను వ్రతమొనర్ప
వలయు నందు నేకాదశిపౌర్ణమియును
భాను సంక్రాంతిదినములు ఫలముగలవి. 28

చం. నిరుపమభక్తి చిత్తమున నిండివెలుంగగ నిత్యకృత్యముల్
జరిపియు ఆపయిన్ హృదయసారసమందు రమాసతీ మనో
హరు నుతియించి రాత్రిసమయం బరుదెంచినయంతనే ద్విజుల్
గురులనువచ్చి విశ్వహితకోటినిబిల్చి వ్రతంబొనర్పనౌ, 29

గీ. స్థలము శుద్ధియొనర్చి శ్రేష్ఠమగు వస్త్ర
మందు పరచి బియ్యముపోసి అతదుపరి
కలశమిడి దానిపై అంచుగలది గట్టి
వస్త్రముంచి ఆచట హరి ప్రతిమఁబెట్టి. 30

గీ. తొలుత విఘ్నేశ్వరుని భక్తితోభజించి
జలధిసుతను లక్ష్మీదేవి సంస్తుతించి
విష్ణుమూర్తిని సద్భక్తి వినుతిఁజేసి
శివుని పార్వతి ధ్యానించి మిపులబత్తి. 31

గీ. సూర్య శశి కుజ బుధ గురు శుక్ర మంద
రాహు కేతు గ్రహంబుల ప్రస్తుతించి
అష్టదిక్పాలకుల మనమందుఁ దలచి
సత్యనారాయణుని పూజ జరుపవలయు. 32

గీ. స్త్రీలుకూడ ఈవ్రతమును చేయవచ్చు
నాల్గువర్ణముల్ వారలౌనర్పదగును
ప్రతి లసద్భక్తి నెవ్వడైన వ్రతముఁజేయ
వచ్చు నే దినమైన పావన దినంబె. 33

ఆ. పంచదార నెయ్యి పాలు గోధుమపిండి
అరటిపండ్లు వక్కలాకులు కొని
మోదమున ప్రసాదమునువండి శ్రీ సత్య
విభునకిడుగవలె నివేదనమ్ము. 36

ఆ. పిదప దక్షిణలను విప్రులకొసగి ఈ
వలె ప్రసాదము హితభక్తులికి
కలియుగమ్మునందు సులభ వ్రతంబిది
అనుచు హరియనె కలహాసునకు. 35

చం. హరికలహాసనుంగని ప్రియంబున నిట్లనిపల్కె అర్థిమీ
కెరుఁగఁగజేసినాఁడను మునీశ్వరులార, మనోరథమ్ముల
సరసన దీర్పఁజాలు నిది సత్యనిపూజ ధరిత్రిలోపల
పరమ పవిత్రమైనది శుభంబులుచేకురు దీనిజేయుచో. 33

గద్యము:— ఇది శ్రీ సత్యనారాయణ వరప్రసాదలబ్ధ కవితా సనాథ ఓలేటివంశ రామనాథ ప్రణీతంబైన స్కాందపురాణాంతర్గతమైన రేవాఖండమ్ములోని శ్రీ సత్యనారాయణవ్రత కథలోని ప్రథమాశ్వాసము సంపూర్ణము.

శ్రీ సత్యనారాయణస్వామినే నమః

శ్రీ సత్యనారాయణ వ్రతకథ

ద్వితీయాశ్వాసము

తరల:—వ్రతవిధాన మెఱుంగఁబల్కిన భవ్యయోగి విభూషణా
క్షితిని నెవ్వరు దీనిఁజేసిరొ? చెప్పవేయన శౌనకా
ద్యతివరేణ్యులఁ జూచిపల్కెఁ బ్రియమ్ముమీఱఁగ కాశియం
దతి దరిద్రముపట్టి పూర్వమునందు భూసురుఁడుండెడిన్. 37

కం. ఆకలిబాధకు నోర్వఁగ
లేక లిఖింపగరాని లేములఁబడి త
న్నాకలిమి విడువ ద్విజుఁడు కృ
పాకలిత స్వాంతుహరిని బహువిధములుగాన్. 38

గీ. ఆత్మలోనఁదలంచి భిక్షాటనమున
కరుగుచుండంగ మార్గమధ్యస్థమందు
తన్నుమించిన నిరుపేద తాతయొకఁడు
కన్నుగవకు దైన్యంబట్లు కానబడియె. 39

మ. తిలకింపబడి వృద్ధవిప్రుఁడనె ధాత్రీసురేంద్రా, ఇటుల్
పలుపాట్లేటికి పొందుచుంటివి దరిద్రత్వంబు ప్రాప్తించెనా?
తెలియంబల్కవె? క్షేమవార్తలని శాంతింగూర్చు వాక్యంబులన్
వెలయింపన్ దనవార్త సెప్పె వినయ ప్రేమానుబంధమ్ముతో. 40

ఉ. వృద్ధుఁడవంచు విన్ దొలుత వెళ్ళియొనర్చితి ప్రశ్నవేయ నం
సిద్ధుఁడ నైతినిప్పుడు విశేషదయామయ దృష్టిఁజూచి ఓ
శుద్ధమునీంద్ర, దుఃఖముల నుత్రిక్కక సంపదలొందు టెట్లు? నే
విద్దరసౌఖ్యమొందు తెఱఁగేదయినన్ గలదేనిచెప్పుమా. 41

మాలిని:- అనవరత విచారం బాత్మలో బాధ పెట్టగా
తినుట కెడియులేకన్ దీక్షనూహించ నెంతే
వినుము మమ వచస్సుల్ విప్ర! నిక్కమ్ముగా. స
త్యుని వ్రత మొకటున్నా- త్వించు దారిద్ర్య బాధల్. 42

గీ॥ కోరికలుతీరు- రోగముల్ కూడు- భుక్తి
ముక్తులు లభించు- వ్రతమునకో పొసగ మైత్రి-
దయయు సత్యము మదిలోన స్థాపితముగ
సత్యవిభుని వ్రతమొనర్పఁ జాలుదేని. 43

ఆ. వృద్ధ విప్రరూప విభవించు నని నచ్చి
వ్రతవిధాన మహిమ తెలుపగాన
వనికి మాయ మయ్యె దివికి సుప్రసన్నం
తుడు- ద్విజునకు వెలుగు తోచినట్లు.

క. ఏకా దశావతారము
చేకొని శ్రీవిష్ణువట్లు దేవ కనకదశ్
గాక యితరంబుగాదని
ప్రాకట సద్భక్తి పరతఁ బ్రార్థించి హరిజ్ 45

మేదిని:- వ్రతమొనర్పగా భావమందునన్
ప్రతినపట్టి ఆ రాత్రి విప్ర మా
ని తగుభక్తితో నిత్యభక్త క
ల్పతరువా? ననున్ దప్ప బ్రోవుమా? 46

గీ. అనుచుఁ బ్రార్థించి సంకల్ప మాత్మయందుఁ
బూని నిత్యకృత్యములు పరిపూర్తిచేసి
కొనియు భిక్షార్థమై యేగె మనసులోన
సత్యదేవుని నామసంస్మరణఁ బూని. 47

గీ. యాచనార్థము వెడలిన ఆ ద్విజునకు
దోచుకొనువట్లు దొరకె నస్తోక ధనము-
పురుషుని ప్రయత్నమునకు దేవుని బలంబు
కలిగినప్పుడే కద! కోరికలు ఫలించు. 48

సీ. తెల్లవారుటలేదు తిరిగిరా పలుపని
పాట్లలో నుంటిమన్ వారెకాని
ప్రతిరోజు నీకిదే పనియేమి? వారము
పూటరమ్మని పచింపుటలెకాని
యాచనయే సుఖ మయ్యెనా? బియ్యము
నహియని చెప్పు మాసమ్మలె కాని
విధిలేక గొణుగుచు పిడికెడు నూకలు
పెట్టుచువెళ్లను తిక్టకాని
గీ. సుముఖతను రెండుగింజలి జూడరెవరు-
హరి దయాధీ ధితుఁడు ప్రిబ్బనట్టి వేళ
అధిక సుఖమెట్టు లబ్బు? సత్యప్రభుండు
నేడు కృపఁజూపెఁగాన నీ వేడు కయ్యె. 49
కం. ప్రార్థించిన ద్రవ్యంబిడి
తృప్తుండై వస్తు వితతిఁదెచ్చియు ద్విజులన్
ప్రాప్తులను బిలిచి వ్రతము స
మాప్తముగావించె భక్తి మర్యాదలతోన్. 50
గీ. వ్రతమొనర్చుట కతన నా బ్రాహ్మణుండు
దుఃఖవార్ధిదాటియు- తులఁదూగు చుండె
భాసురైశ్వర్యములతోడ- భక్తవరుల
కీశు దయగల్గ కొఱత లింకేద నుండు? 51
చ. అది మొదలా ద్విజుండు కరుణాళువు సత్యని సద్వ్రతంబు నె
మ్మది నతిభక్తిగల్గి ప్రతిమాసమునం దొనరించుచుండె స
ద్విధిని- సమస్తపాపములు పిడినవాడయి జీవితాంతమం
దుఁదనరె స్వర్గసీమ. సుమతుల్ హరిసన్నిధిగాంచుటబ్రమే? 52
కం. భూసురుఁ డిది యొనరిచి సుఖ
భాసురుఁడయినట్లె- దుఃఖబాధలనెల్లన్
బాసి సుఖమొందు మనుజుఁడు
శ్రీసత్యవ్రతమొనర్ప క్షితిలోనెపుడున్.

ఆ. విష్ణుమూర్తిచేత వివరింపఁబడియె ని
య్యది ముని నారదునకు మానసులార!
అనుచు సూతుఁడనఁగ నాలోనకాదు లిం
కెవ్వరైనఁ జేసిరే? మహాత్మ! 54

కం. నావిని యామని వరుఁడను
నోవిని హతపాపులార; ఒకదినమునఁ నీ
దేవుని నర్చించు దయా
భావుని ద్విజుగాంచి తాపసవరుఁడిట్లనియెన్. 55

ఆ. కట్టెలమ్ముకొనెడి కష్టజీవిని, విప్ర
వర్య! నీయొనర్చు వ్రతమదేమి?
దాహశాంతికి తమగేహమ్ము దర్శింప
నాకు దైవదర్శనంబు లీల. 56

క. "దృష్టికి గోచర మయ్యెను
స్పష్టముగా నాకుఁ దెల్పవలతు నిదేమో?"
"కష్టములు తుల్లెను మనో
భీష్టము లొడగూడె దీని నేనొనరింపన్" 57

గీ. సత్యనారాయణ స్వామి సద్వ్రతమిది
వాంఛితార్థము లీడేర్చు ప్రతిభగలది-
దీనిఁగావించి, నేను సంతృప్తిఁ గంటి
హాయిగ మనుచుంటి నయ్యా! యనఁగ. 58

ద్విపద. వ్రతమహిమంబును వ్రతవిధానంబు
వ్రత ఫలమునెఱింగి భక్తి సంపత్తి. 59

ద్విపద. దైవప్రసాదంబుఁ దనిసి భక్షించి
కావలసిన యుదకముఁగోరియతఁడు. 60

శా. ఆమీదన్ స్వగృహమ్ముఁజేరి అతిభక్త్యా సత్యనారాయణ
స్వామీ! కట్టెలు విక్రయించి లభియింపగా ద్రవ్యమద్దాని తో

నే మీయొక్క వ్రతంబొనర్చుటను పూనెన్ మ్రొక్కినవ్వాఁడు- భ
క్తాపోహ[illegible] [illegible] సేవక శ్రేణికిన్. 61

గీ. కాష్ఠ [illegible] [illegible] [illegible]
పెట్టుకొని [illegible] [illegible] [illegible]
సత్యవల్లభు [illegible] [illegible] [illegible]
ద్విగుణిత [illegible] నా [illegible] సందు. 62

ఆ. వంటచెఱకు [illegible] [illegible]
తరువు [illegible] [illegible] [illegible]
[illegible] [illegible] [illegible] [illegible]
భక్తి వలన భుక్తి [illegible] 63

సీ. కట్టెలమ్మెడి [illegible] [illegible] [illegible]
[illegible] [illegible] [illegible]
అను కష్టకము [illegible] [illegible] వత్తుబు
గోధుమచూర్ణము [illegible] [illegible]
భక్తిచిత్తములోన భాసిల్ల సత్యదే
వుని స్మరింపుచు గృహమ్మునకుఁబోయి
స్థలశుద్ధిగావించి సంతోషచిత్తుఁడై
విప్రులబాంధవ్య [illegible]

గీ. విలిచి కల్పోక్తవిధినిగావించి వ్రతము
జనులకందరి కొసఁగి ప్రసాదమతఁడు
పుత్రపౌత్రులతో వృద్ధిఁబొంది జీవి
తాంతమున విష్ణులోకము సంధగలిగె. 64

కం. అనిశౌనికాది మునులకు
వివిపించెను సూతమౌని ప్రీతిదలిర్పం
గను స్కాందపురాణములో
వనుగల దిది తెలుఁగు రామనాథుఁ డొనర్చెన్. 65

శ్రీ సత్యనారాయణస్వామినే నమః

శ్రీ సత్యనారాయణ వ్రతకథ

తృతీయాశ్వాసము

చం. మునివరులార! కష్టములు పోవుటకై మునుకృష్ణుఁ [illegible]
డును ధరణీసురేంద్రున [illegible] పూ
జను జరిగించి [illegible] కథను చక్కఁగ [illegible]
చిన యొకరాజు [illegible] 66

గీ. ఎవ్వరే కోర్కెలం గోరి [illegible]
నాచరింతురో? వారి కయ్యవి లభించు
నని నుడివితి. మీకు గదా!— ధరను
ఘనతఁ బాలించుచుండె— ఉల్కాముఖుండు. 67

గీ. క్షితిని సుమతి [illegible]
సతతము నిగమసహి [illegible]
[illegible]
[illegible] 68

కం. నిగ్రహ మింద్రియములు [illegible]
నాగ్రహ మరికోటులందు [illegible] ననన్
విగ్రహము ప్రజలపయిని [illegible]
నుగ్రహము సుదాల్చి ధరను నేలుచునుండెన్. 69

ఉ. భూవిభు పత్ని పేరిమ [illegible] పూర్ణగుణాన్విత [illegible] ని
ద్యావిభవ ప్రమోదవతి [illegible]
శ్రీవిలసిల్ల సేవకులచేఁ బరిచర్యలు పొందుచుండి నా
థా! వెలయింప వంశము [illegible] 70

గీ. షష్ఠసంతానములొనర్చి శస్త్రకీర్తి
నీవు గడియించినావుకాని మనవంశ
ముద్ధరింప సంతానమే ఒకటిలేదు!
గతులు లేవంట? బిడ్డలు కలుగకున్న, 71

సుముఖి. పడఁతుకమిన్నా! వయారి! సుతుల్
బడయఁగ సత్యవ్రతంబు కతం
గడు ముదమారంగఁజేయుద న
ప్పుడు మనవాంఛల్ ఫలించుఁజుమీ! 72

కం. అనవిని యటులే చేయుద
మని వినయముతో వచించె నర్ధాంగి; విభుం
డును సన్నాహము లన్నియు
నొనర్ప మంత్రుల కనుజ్ఞనొసఁగెఁ బిరానన్. 73

గీ. హితులు బంధువులును పురోహితులువచ్చి
పతితపావనుఁడగు సత్యపతికిమ్రొక్కి-
రాజవిభుడిచ్చిన ప్రసాదరాజముగొను
వేళ బేహారియొకడు నివాళిగొనుచు. 74

మత్తకోకిల. మిమ్ము నంచరిగాంచి సంతము మేటితీర్థంబోయిటుల్
గ్రిమ్ముచున్నది ధూళిరుంచవిగాంచి పర్తకరితిగా
నెమ్మదిం దలపోసిపచ్చితి- నెమ్మిదెల్పు మిదేమొకో?
సమ్మతించి నృపాలకా! యని చయ్యనన్ బ్రతిమాలుచున్. 75

గీ. సాధుఁడనుపేరి కోమటి జాతివాఁడ
ఓడలను నడియొడ్డున నుంచినాఁడ
నీవొనర్చెడిది వ్రతంబొ? నిగమమో? అ
దేమి యర్థించిచేసెదు సామిచెపుమ? 76

ఆ. సాధునామధేయ! సాధుజనవిధేయ!
సాహసాన్వితుడ! కార్యసాధనమగు
సత్యవచనమ్ము సత్యమిట్టిది దీని
సంతతిన్ గుఱించి సఖ్యమంటి. 77

కం. సంతోషమయ్యె భూపతి!
సంతానముకొఱకు నేను సత్యుని గొలువన్
సంతాపమడఁగె నూత్నవ
సంతతము నాహ్వానమునకు స్వాగతమొసఁగెన్. 78

గీ. సెలవు దయచేయుఁడయ్య పిదపను నాకు
అతిఘనాశయమైన సత్ప్రశ్నయందు
తెలియబడినదటంచుఁ దాఁ బలికి వర్త
కమ్ము నిలిపి- గృహమునసేవి కాంచఁజెవి. 79

సీ. కిలకిలనవ్వుచు చిలిపిచేష్టలుచేసి
పాపల్ మెలఁగుగేమె స్వర్గసీమ
అడుగులు తడబడ నడయాడు పసిపాప్పు
ధామమే నందనోద్యానవనము
అమ్మ! నాన్న! అటంచని పిల్చుబిడ్డలు
మెలఁగు గృహమ్మె కల్పలతపు ఫలము
కడుముద్దుమాటలాడెడు చిట్టిపొట్టియుల్
వెలిగెడియిల్లె కన్నులకు విందు

గీ. స్వర్గమలరింప _ నిలుపంగ వంశతరువు
తలఁపఁగా ధాత్రియందు సంతతియెకాదె?
మూలకారణమటువంటి భూరిభాగ్య
మొంద లీలావతీ! వ్రతమొందుగఱదు. 80

సింహారేఖ:— మామకీన చిత్తచోరా!
ప్రేమమీఱ బిడ్డఁగని
క్షేమకరంబగు సత్ఫలంబుగా
నీవు మెప్పు చేయవచ్చున్.

గీ. వాని తర్వాత మెచ్చుకొన్నారు తమకు
బిడ్డపుట్టిన వైభవము గాంతమంచు
భర్తతోఁగూడి తమునాగనవిడి చేరి
యూహసని దానకర్మంబు చేయుచుండ్రి.

సీ. పతిమశ్రప్త్యసంబంధకేళీసుఖంబి
దమున భోగించుట విమలకీర్తి
అతిమధురపదార్థ వితతిభక్షించి సం
గమముగావించుట కమ్రవాక్కు
దైవచింతనము చిత్తములలో మెఁగాది
కేళలొందుటను భక్తిప్రపత్తి
కాంతుల్ విసాళించు ఘనదీపికగలట్టి
గది శయనించుట కడిదికలిమి

గీ. గలుగుబిడ్డ కోమటి - దంపతులకుఁ గలుగు
టబ్బె! —నవమాసమ్ము లరుఁగుపిదప
నొక్క శుభదినమందున నొకకుమార్తె
లేతచంద్రుని మించివానికి జనించె.

సీ. లాటరీలోన కోట్లకొలఁది రూప్యముల్
తనకు చేకూరు నాతనివిధాన
చిన్నతనమునుండి శ్రీమంతు కాల్ డన్ను
స్థాయిసంపాదించు జనునిపోల్కి
చిరకాలమునకు వాంఛించు దైవమ్ము సా
క్షాత్కారమొందు భక్తవరురీతి

కష్టించి తాఁగూర్చు కబ్బమ్ము ప్రతినోట
 గణుతింపులందు సత్కవియ టుపలె

గీ. మోదసాగరమందున మునిగితేలి
అతులితానంద డోలనుయ్యాలలూగి
రమ్యసంతోషవని విహారములొనర్చి
మించిరా సతీపతులుజన్మింప తనయ. 84

ఆ. వేడ్కనీరుపోసి పెంచిన మాలతీ
లత విధాన నవకళలలఁజిమ్ము
శుద్ధ విదియచంద్రుపద్ధతిఁ బెరుగుచు
ముద్దుపుత్రి మోదమును ఘటించు. 85

గీ. బాలచంద్రునిభాతి నాబాలికయును
వృద్ధిఁబొందుటవలనను పేరుపెట్టి
తిరి "కళావతి"యని—సత్యదేవుపూజ
మాటయె బెహారిదంపతుల్ మరచినారు. 86

సీ. ప్రేమసంపన్నుఁడౌ ప్రియభర్తననురాగ
 దీధితుల్ మెఱయ సతితిలకించి
ఓయి మనోహరా! ఒకమాట— తొల్లి సం
 తతి కల్గునెడల వ్రతంబొకండు
గావింతునని మ్రొక్కఁగా పల్కఁకొంటిమి
 మరచితిమామాట దురితముకద!—
—లీలావతీ! మనబాలిక వైవాహి
 కములో నొనర్తుము ఘనముగాను
గీ. తొందరేటికి యనిపల్కె తోయజాక్షి
తను సమాధానపరచి వర్తకనిమిత్త

మతఁడు పట్టణమునకు ప్రియాణమయ్యె
భర్తృవాక్యములకామె మార్వులకకుండె.

కం. అల్లారుముద్దుగా తమ
పిల్లను తలిదండ్రులెంత వేడుక మది రం
జిల్లగ పెంచుచనుండఁగ
మెల్లన వదియేండ్లవయసు మెలఁతకువచ్చెన్.

సీ. తనతోడి చెలులతోడనుగూడి ఉద్యాన
వనములకు షికారు కనుచుపోవు
వినువారిచెవులకు విందొనర్పగహాయి
పాటలు స్వరయుక్తి పాడుచుండు
అర్థసంయుక్తి పద్యములు పఠింపుచు
రమణినేర్చినది పురాణములను
పాకశాస్త్రము పతివ్రతలధర్మవులను
ప్రేమసంగతులు గురించితెలిసి
గీ. కొనినని వయస్సుతోజ్ఞానమును వికాస
మొందువట్లు కళావతీ సుందరాంగి
అపుడు తల్లిదండ్రులు వినోదాబ్ధితేలి
తగిన వరునిగూరిచి ప్రయత్నములొనర్ప.

కం. దూతనొకని రావించియు
నాతవయకుఁ దగినవరుని నవయువకుని వి
ఖ్యాతవణిక్పుత్రుని ఓ
నీతిపరా! చూచిరమ్ము నీవనిపలికెన్.

గీ. పెట్టిచెప్పినవాక్కులు చెవినిబెట్టి
గ్రామములు, పట్టణములు నగరములెల్ల

తిరిగి కాంచనపురమున స్మృతసమాన
రూపగుణనిధి వైశ్యపుత్రిఁ బిలకించి. 91

ఆ. షావుకారిపిల్ల చక్కనిచక్క భా
గ్యములఁ దూగులాడు కనకలక్ష్మి
చిన్నవయసుగలది పేరుకళావతి
వేడ్కయగునె? నీకు పెండ్లియాడ? 92

సీ. ఇష్టమయ్యెను—పితృనింగి తమ్మునెఱింగి
వెడలివచ్చెదము నిజ వెంబడించి
అని వచించి బెహారితనయుండు తలిదండ్రు
లను గూడుకొని దూతవెనుకసాధు
గృహముచేరిన శుభావహముగా నాతఁడు
ద్విజులు దీవనలు గావించుచుండ
వాద్యఘోషలు కర్ణపర్వంబుసేయఁగ
తనరక్షకన్యాదానమును నొనర్చె
గీ. బంధుజనులకు భోజనభాజనములు
స్నేహితులకు నల్పాహారమోహారములు
దాసతతికి కొన్కలు ముదంపడియొసంగి
మరచినాఁడు, సత్యప్రభు మహితపూజ. 93

గీ. నాస్తికత్వముఁ బ్రబలమొనర్చు, బంధు
వర్గమెందునసూయకాస్పదమునిచ్చు.
ధర్మమునశింపఁజేయు పంతములు పెంచు
దైవభక్తిహరించును ధనమదంబు. 94

మ. తనుఁబూజించుటవీడి భాగ్యములతో తన్వొందుబేహారి చే
ష్టమనొక్కింత మది దలంచివహా! దుష్టాత్ముఁడై నావ్రతం

బు నొనర్పుండని కోపగించె వణిజుణా పుణ్యుండు సత్యుండు—క
ర్మనియోగమ్మున అల్లుఁగూడుకొని రమ్యంబున్ ధనావేష్టితం
బున్నై గ్రాలెడి రత్నసానుపురికిణా పోయెన్వణిక్ప్రాధుడుణా. 95

కం. అందుఁజని చేయువర్తక
మందు వివిధగతుల లాభమందుచు నటుపై
నం దాముచంద్రకేతుని
సుందరనగరమునకేగి సుఖులైయుండెణా. 96

కం. భ్రష్టప్రతిజ్ఞు వణిజుని
కష్టములగు దుఃఖములను కొంచెదవనుచున్
శిష్టప్రియుఁడు శపించెను
నష్టములీకున్నెఁ- సత్యనాయకుపలుకుల్, 97

ఆ. శాపమహిమవలన చంద్రకేతునృపాలు
మందిరమున ధనము మణులుదోచి
దొంగలపుడు భటులతో తరుమంబడి
వణిజులొద్ద విడిచి పారిపోయె, 98

కం. చోరద్వయంబుగా న
వ్వారిని జమకట్టి, కట్టివైచి కరములణా
వేగమె దూతలు తమకు మ
హారాజగు చంద్రకేతు కగుపడఁజేయున్. 99

కం. కారణములడిగి న్యాయ వి
చారణమొనరింపకుండ జనపాలుఁడు వి
షాకరణ మల్లుని మామను
దారుణమగు జెయిలు నునుపదగునని పలికెన్. 100

గీ. సత్యదేవుని మాయచే సాధుఁడాడు
వాక్కులెవ్వరు వినరు తత్ వైశ్యధనము
చంద్రకేతు నృపాలుచే సంగృహీత
మయ్యెః విధిదాటనెవ్వనికైనతరమె? 101

ఆ. ఇంటనుండు సాధునిల్లాలు రోగముల్
తనువునందు - వ్యథలు మనసునందు
వేదనలనుగూర్ప భిక్షమెత్తుకొనుచు
వీధులందుతిరుగు బాధితయయి. 102

గీ. ఇంటిలోగల ద్రవ్యమునెల్ల చోరు
లపహరించుట - పతులు గృహమ్మునందు
లేకపోవుట - లీలావతీ కళావ
తులు శ్రమలబడి బ్రతుకులే దుర్భరముగ. 103

గీ. గడుపుచుండంగ నొకనాడు గడపదాటి
భిక్షకై కళావతి ఒకవిప్రునిల్లు
గూర్చి వెళ్ళఁగ నచటద్దైవార్చనమ్ము
చేయువారిని సుజనుల చేరియామె. 104

గీ. సత్యనారాయణుని కథ సాంతముగను
విని మహానందమొంది గైకొని ప్రసాద
మాత్మలో సత్యదేవుని ప్రార్థనమ్ము
జరిపి నిజగృహమునకేగ జననిచూచి. 105

చం. తనయరొ! రాత్రియయ్యె. పతినాపునలేదు స్వతంత్రబుద్ధివై
జనపున నిష్ఠమొకడకు సంశయమించుకయైనలేక పో
యిన పరులేమియందురు? పయిన్ నవయౌవనభాసురాంగివై
తనరుదు తప్పుకాదె? పరధామములందు నిశింజరించుచో. 105

కం. లోచనజలమొలుకఁగ ఆ
లోచనలేకుండ నిజమెఱుంగఁగఁ జేయన్
వాచక కళావతీ సఖి
ఆచిట్టివయారివాక్కు లాలించివెసన్. 107

శా. పిల్లా, నీజనకుండు నీకనుచుగావింతున్ వ్రతంబంచు తా
నుల్లంబందునమ్రొక్కు దల్చుకొని దర్పావ్యగ్రకగర్వంబుతో
నొల్లం డెన్నడు సత్యనర్చనములయ్యో! ఇన్ని కష్టంబు లి
ట్లుల్లంఘించుటచేతనె కలిగెమాయాపేత మీదుఃఖముల్. 108

కం. తనయులు కలుగక నాపతి
యొనరింతును సత్యపూజలురుభక్తి నటం
చని విన్నబొంది నాడిది
వినివంతనె జ్ఞప్తియయ్యె విభుపూజనముల్. 109

గీ. ప్రతినవట్టినవారు నన్ ప్రసవమైన
పిదపచేయరదేల? నా పెండ్లివేళ
నైనఁ దలపెట్టరేల? సత్యప్రభుండు
ప్రేమగలవాడుకాన కావింతమిపుడు. 110

చం. మగుడ వ్రతంబుఁగూర్చి కుమారివచించినయట్లు వెంటనే
తగినప్రయత్నముల్ సలిపి దైవముభక్తిఁదలంచి యందరిన్
మిగులవిధేయతన్ బిలిచి మేలుఁదలంచి ప్రసాదమెల్లవా
రిగొనుడటంచుపంచి విభుప్రేమకు నల్లనిక్షేమవార్తకున్. 111

చం. శుభముగురించి తానెదురుసూచుచు వందనిభావిజీవిత
ప్రభ కనువిందుగూర్చుదినరాజు మదెన్నడొకోయటంచు మో
దభరితచిత్తయైన తనతల్లినిఁజేరి కుమారియిట్లనెన్
ప్రభుకరుణాకటాక్షమున బావయు నాన్నయు రాకయుందురే? 112

ఆ. తల్లిపిల్లలిట్లు తలపోసికొనియుండ
పిరియముఁజెంది సత్యవిభుడు - చంద్ర
కేతు నృపతికంత రాతిరి కలలోన
కానబడి పలికెను ఘనత మీఱ. 113

చం. నరవర! నీవుబంధితులొనర్చినవారలు చోరులుఁ గారు న్యా
యరహితమూర్తివై యిడివివైనను వీడుమువైశ్యులైన యా
వరగుణరాసులకు ధనమువారికొసంగి తదీయరీతిగా
జరుపకయున్న నీకులముసర్వము నాశనమేనొనర్చెదన్. 114

చం. అనఁ గలలోనిపల్కులు జనాళికి జోస్యులకున్ వచింపగా
"జనపతి! దైవవాక్కులు నిజంబగు" నావిని చంద్రకేతుఁడం
తనె చెఱసాలనుండి తనధర్మవుతప్పక తీయుడంచు నా
జ్ఞనుభటపాళికీయనటుసల్పిరి వెంటనెచంద్రకేతుడున్. 115

కం. దైవాధీనముచే మిము
పావనమతులార, ఖయిదుపాలొనరిచి దుః
ఖావిహ్వలుల నొనర్చితి
భావింపకుఁడి తరముగ శుభంబగుమీకున్. 116

కం. కారాగార విముక్తుల
వారిని గావించి నూత్నవస్త్రము లిడుచున్
క్షౌరములొసరిచి, ద్విగుణిత
భారధనంబొసగి వారి పయనమొనర్చెన్. 117

గద్యము — ఇది శ్రీ శతమర్షణగోత్రపవిత్ర ఓలేటి వంశతిలక
రామనాథశాస్త్రి కవి విరచితంబైన సత్యనారాయణవ్రతకథ
యందలి తృతీయాశ్వాసము సంపూర్ణము.

శ్రీ సత్యనారాయణాయనమః

శ్రీ సత్యనారాయణ వ్రతకథ

చతుర్థాశ్వాసము

కం. సూతా! సద్విజ్ఞాన వి
ధాతా! మునిగణసమేత! ఘనచరిత! వి
ఖ్యాత! యశోపేత! గుణ
వ్రాతా, తదుపరికథన్ కృపఁ జెప్పఁగదే. 118

గీ. అనుచు శౌనకాదిమునీంద్రు లడిగినంత
వర్తకులు రాజుచే విడువంగబడి ప్ర
మోదమున మంగళాచార పూర్వకముగ
యాత్రసాగింప ద్విజుల మర్యాదఁ జేసి. 119

కం. ధనమొసఁగి బీదవారల
కును పయనము సుఖకరముగఁ గొనసాగుటకై
ఘనమగు దీవనలంగొని
స్వనగరము గూర్చివెడలె వణిజుం డంతన్. 120

గీ. కొంతదూరము పయనింప కోమటులను
దండిరూపముదాల్చి సత్యప్రభుండు
చేరి వారిమనసు పరీక్షింపఁగోరి
నౌకఁగలవేమటంచు ప్రశ్నమును వేయ? 121

చం. ధనమదముప్పతిల్లగను దండినిఁ జూచి "సెబాసు, ద్రవ్యముం
డినయెడ దొంగలించుటకుఁ లీవిగవచ్చితివే లతాదులే
మినహా మరేమిలే" "వన—క్షమింపగరాదని యాత్రిదండి "నీ
వనినవచస్సులే నిజములయ్యెడునంచు" మరొక్కచోటకున్. 122

శా. ఆసన్నాపిగమించి సాగరసమీపా వేష్టితుండయ్యె నా
కాసంపత్తులతొడి పత్రిములగా గావించె శ్రీనాథుణ్ణా
మోసంబుంగనిసెట్టి దుఃఖవశుఁడై మూర్ఛిల్లగా అల్లఁడ
య్యా సంతాపముసెందెదేమిటికి ధైర్యంబూనుమిప్పట్టునన్. 123

కం. కోపమును సెంది నీ పై
శాపముఁ దానొసగినాఁడు సన్యాసి. మహా
లోపము నీలోగలదు స
మీపము నందతఁడు గలఁడు మిక్కిలిబత్తిన్. 124

ఉ. దానిని వేడుకొన్నయెడ వైభవముల్ప్రసమకూరు సర్వముఁ
దానొవఁగూర్పఁగాఁగలఁడు నాకమొనర్పఁగలాడు కావ న
వ్వాని పదాంబుజమ్ములకు వందనముల్ బొనరింతమంచు నెం
తేనియుఁ బ్రీతివల్లుఁడు సుధీగరిమంబునఁ బల్కెవెంటనే. 125

కం. దండీ. కైకొనుమిదె. నా
దండము - క్షమింపు నాకృతంబగు తప్పుఁ
నిండింష్టము వడవలలో
మెండుగ తనమననిరాగి మేలగునంచున్. 126

గీ. మాటిమాటికి నాపూజమరచు కతన
మూటిసూటిగ కష్టాల మ్రొక్కుచుంటి
వేటికీమేటి మరపులి ల్లెపుడునుః కి
రాటిపీటికి మత్పూజ రమ్యరక్ష. 127

కం. భగవంతుని మాటలువిని
విగత విచారుఁడు బెహారి నిలసిత భక్తిఁ
తగస్తుతులొనర్చి నాకుఁ
తగునాః నినుఁబొగడ సురలతర మేకాదే. 128

ఉ. ఓవరమేశ. నీమహిమలుజ్వలమైనవి బ్రహ్మకైన నెం
తేతతికింతఁగాలవు బుద్ధిజనులంతయు నీమహిమాయకున్

లోపలివారలే, సుగుణలోల, మునీశ్వరపాల, భక్తసం
తాపవిదూరశీల, తవదాసుని మూఢుని నన్ను బ్రోవవే. 129

శా. నీమాయన్ భ్రమలందుఁ జిక్కుకొని ధ్యానింపంగలేనైతి - న
య్యో. మూఢాత్ముఁ డజ్ఞానశూన్యుఁడను నే నొక్కింత విజ్ఞానినై
స్వామీ, ఇప్పుడెఱుంగజాలితిని నాభాగ్యంబు రంజిల్లఁగా
నీమీదన్ గురినిల్పి నీవ్రతములన్ నేనెప్పుడున్ జేయుదుఁగా. 130

కం. శరణాగతవత్సల. నా
దురితమ్ములడంచి ప్రేమతో నాధనముఁగా
తరణిని నిల్పుము - సజ్జన
పరిపాల. కృపాలవాల, భగవంత, హరీ. 131

గీ. భక్తితాత్పర్యములు గలవైశ్యవరుల
దీనతనుజూచి శ్రీసత్యదేవుఁడపుడు
కోమటులు కోరుకొన్నట్టి కోర్కులిచ్చి
మగుడకన్పడకుండ తా మాయమయ్యె. 132

కం. ఆనారాయణు డంత
ర్ధానమ్మగుపిదప నావ ధనమయమగుటఁ
దాను పొడగాంచి దేవు న
మానదయకుఁ బాత్రుఁడయి కనుంగొని యల్లుఁ. 133

గీ. "కోరిక ఫలించె — విప్రుల గారవించి
స్వజనులను బిల్చి వ్రతము సద్భక్తిజరిపి
పయనమొనరింత" మంచు సల్లెయొనరించి
అల్లునింగూడి పురికి ప్రయాణమయ్యె. 134

కం. తన జామాతనుబొడగని
కనుగొంటివె? రత్నపురము, కపురంపుదమం
చని ధనరక్షకభటు నొక
నిని, వచ్చెడివార్తదెల్ప - నియమింపగఁ; 135

సీ. ముందుగా భటుఁడేగి ముదమార వర్తకు
పత్నికి నట్లని పల్కినాడు
తల్లి, మీపెనిమిటి యల్లునితో. నౌక
రులతోడ హెచ్చుసిరులను గూర్చి
వచ్చుచున్నారు. నన్బంపిరి ఈ 'శుభ
వర్తమానము' మీకు పలుక నంచు—
—నావిని "పుత్రికతో వినవమ్మ. నే
ముందేగెద వ్రతము పూర్తిచేసి
తే. గీ. శీఘ్రముగరమ్మ"—తల్లి వచించినట్లె
పూజ పరిపూర్తిగావించి రాజవదన
విభుని సందర్శనాపేక్ష వేగిరింప
తమ ప్రసాదముగొనుట మానినదియపుడు. 136

గీ. సాగర తరంగములరీతి స్వాంతమందు
మోదవీచికలొప్పార నాధుఁజూడ
జలధి సామీప్యమునకు నుజ్వల కిరణము
పోల్కి వెళ్ళిన దా నవమోహనాంగి. 137

కం. మోదము ప్రియవిభునందు ప్ర
సాదముపయి మరపుకలిగి చనుదెంచుట నా
మీద మిగుల కశ్రద్ధయె.
ఖేదము కలిగింపవలె, నకికి లేకున్నఁగా. 138

కం. అతి నీరసభావము నా
వ్రతమువయి. ప్రసాదమందు బరపెనటంచుఁగా
బతియు ధనముగల నౌకను
పతనమొనర్పంగ నీట భామామణియుఁగా. 139

సీ. కనుఁగవ నీరొల్కఁగా విలపింపఁగ
వరవర్ణినిని కళావతినిఁ గాంచి

బంధువు లపుడు "యౌవనవతీ, విధి వైప
రీత్యముదాట నేరికి తరమ్మ?
పీ పూరడిలు" మన — విజసుత పైబడి
లీలావతి విలాపపాలయగుచు
"నాచిట్టితల్లి, ఎన్నడు తలంపని పని
నేడయ్యె నెంతటి కీడుమూడె"

గీ. వనుచు విభుఁజేరి ఏ హేతువునను అల్లుఁ
డున్న తరణి మున్గినది మహోదధిని? వి
చారణ మొనర్పుఁడనుచు విచార వక్త్రి
యగుచు సత్యుని మాయయేయగునదేమొ? 140

ద్విపద- అని సాధునకు ప్రియమారగా పత్ని
వివిపింపఁగా దైవవివశుఁడై యతఁడు. 141

ద్విపద- చేయునదిలేక చేష్టల నుడిగి
మాయకు లోనయి మాటాడకుండె. 142

ఆ. రమణి పాదరక్షలను గయికొని కళా
వతి సహగమనమ్మె గతియటంచు-
వారి నిధినిజేరె - స్మరరూపుఁడనురాగ
జలధియైన మగని సంస్మరించి. 143

ఉ. ఎట్టులో లేక లేక జనియించిన నోములపంట బైట క
వ్పట్టిడు ప్రాణమాత్మ సుతబాసి యెటుల్ సహియింతువంచు నా
పెట్టి సమస్తబంధువులసేరి కృపాయురి సత్యదేవుఁ దీ
గట్టివిపత్తునుండి నను గాచిన భక్తిప్రతంబొనర్చెదన్. 144

గీ. సర్వబంధువుల్ తనకు సాక్ష్యముగ నిలువ
సత్యదేవున కిడె నమస్కార మతఁడు—
వర్తకుని దీనతనుజూచి....భక్తులందు
ప్రేమగలహరి ఆకాశవీథినుండి. 145

కం. ఈకరణి పలికె - వర్తకః
నీ కొమరిత మగనికొఱకు నిస్తుల మోహ
వ్యాకులతయయి ప్రసాదము
చేకొనక నిరాకరించి చేరిన దిచటన్. 146

చం. మరలసుతావక ప్రియకుమారిగృహమ్మునకేగి భక్తితో
సరవి ప్రసాదమున్ గొని వెసం జనుదెంచిన ప్రాణనాథు మో
హనమునఁ జూడఁ గాఁగలదటంచు వచించినః నల్లె పేయఁగా
హర దయ నొక తేలినది—అంచరిమోములు నవ్వు బండ్లయెన్ 147

శా. ఆనందమ్మును పట్టలేక విభు దేహస్పర్శ గావించుచున్
మే నుప్పొంగ - కళావతీసఖి నిజస్వామిన్ అసద్భక్తితో
ధ్యానంబున్ బొనరించి — తండ్రిగని నాన్నా! జాగుగావింప క
ష్టే నీమంబున పూజచేయవలె- నింటిం గూర్చి పోఁ జెల్గాగిఁ,148

ఉ. ముద్దులకూతు వాక్కులకు మోదమునెంది బెహారి- భక్తికిన్
హద్దులులేక- సత్యవిభు నర్చనఁజేసి ప్రసాద మూని ఆ
పెద్దలదీవనల్ గొనుచు ప్రీతులఁజేసి సుబంధుకోటి నిం
కెద్దియు లోటులేక- సిరు లింటను నాట్యములాడుచుండగఁ 149

గీ. వర్తకుఁడు ప్రతిపూర్ణిమా పర్వదినము
అందు సంక్రాంతులందు సత్యార్చనంబు
సలుపుచు కళావతీభాగ్యసమితిగనుచు
నిహ పర సుఖంబు లందె - లక్ష్మీశు కరుణ. 150

—: గ ద్య ము:—

ఇది శ్రీ శతమర్షణసగోత్ర పవిత్ర వోలేటి వంశోద్భవ
రామనాథశాస్త్రి ప్రణీతంబైన స్కాందపురాణాంత
ర్గతమ్మైన రేవాఖండమ్మందలి సత్యనారాయణ
వ్రతకథలోని చతుర్థాశ్వాసము సంపూర్ణము.

శ్రీ సత్యనారాయణాయనమః

శ్రీ సత్యనారాయణ వ్రతకథ

పంచమాశ్వాసము.

కం. కోరికపుట్టెను వినగా
వేరొక కథ సత్యుఁ గూర్చి వివరింపఁగదేః
కూరిమి మీఱఁగ మాకున్
సూరిజనచకోరచంద్రః సూతమునీంద్రాః 151

ద్విపద- అని పల్కు శౌనకాద్యతివరేణ్యులకు
వినిపింపఁ దొడఁగె సంప్రీతి సూతుండు. 152

ఆ. తొల్లి ధరణినేలు తుంగధ్వజుండను
మహివిభుండు - వేట మనసు తవిలి
వనముకేగి వివిధ వన్యమృగంబుల
సంహరించి అలసి శాంతికొఱకు. 153

చం. అతఁ డొక వృక్షమూలమున కాదటఁజేరి కనుంగొనెన్ రమా
పతి హరి సత్యవల్లభుని భక్తిఁ దలిర్పఁగఁ గొల్పు గొల్లలన్
వ్రత మిటు లేల చేతు రని ఫక్కున నవ్వుచు గర్వచిత్తుఁడై
నతు లిడఁ డయ్యె దేవునకు నాయకమత్తత మేను నిండగన్. 154

గీ. తనకు గొల్లలిచ్చిన ప్రసాదమ్ము చూచి
గొల్లలట. సత్యవ్రతమట, కొనఁగవలె ప్ర
సాదమట. ఛీ, గ్రహింపఁగా రాదటంచు
హేళన మొనర్చినాడు మహీవిభుండు. 155

ఆ. భూ విభుఁడు ప్రసాదమును నెంచఁజేయుట
వలన యింటగల సిరులు నశించె
పుత్రశతము భార్యముని - ఇయ్యది
ఎఱిఁగి దైవమ యమే యటంచు. 156

ఉ. గోపగణంబుఁజేర్చి వగతో నరవల్లభుఁ డిట్లుపల్కె నే
కోపముఁజెంది మీరిడిన గొప్పప్రసాదము ధిక్కరింప వి
త్తేశ్వమువంటి మాకులము శీఘ్రము నశించిన విప్రభక్తితో
శ్రీపతిపూజ సేసినను క్షేమయుతుఁ జొనరింపుడీయనెన్. 157

గీ. రాజువార్తతోఁగూడి శ్రీరమణుపూజ
సలిపియు ప్రసాదముంగొన సకలవిభవ
ములు లభించె పంత్యన మోక్షమబ్బె
తేలికవ్రతంబు దీనసిద్ధించు నన్ని. 158

కం. ఈకథ వినిన పఠించిన
చేకొని వ్రతమాచరింప క్షితిజనములకున్
శ్రీకరమగు - కులవృద్ధియు
ప్రాకట యశముఁ లభించు భగవత్కరుణన్.

సీ. కటికదర్యదుఁడు కావించఁగా దీని
సకల భాగ్యములు వానికి లభించు
బంధింపబడి కష్టపడువారు పత్యదే
వుని వ్రతింపంగ విముక్తిగలుగు
భయవిహ్వలురు సత్యవ్రత మొనరించిన
బయటపడుదురు తద్భయమునుండి
ప్రజకెల్లరకు మనోరథ సిద్ధియగును శ్రీ
సత్యనాయకుని పూజలు బొనర్ప

గీ. అంత్యకాలమునందు మోక్షార్థులగుట
కిందు సందియ మదిలేదు — హితముతోడ
మీకుఁ దెల్పితి నిది వైభవాకరంబు
కలియుగాన విశేషసత్ఫలముగలది. 160

గీ. కలుగును విముక్తి ఘోరదుఃఖములనుండి
మనుజులీవ్రత మొనరింప మహితపూజ
జన్మరాహిత్యమునకు శ్రీ సత్యసేవ
ప్రజలపాలిటి కరయ శ్రీరామరక్ష. 161

గీ. సత్యదేవుఁ డీశ్వరుఁడును సత్యవిభుఁడు
సత్యనారాయణుండను సంజ్ఞలొప్పి
వెలయ పలురూపములఁదాల్చి కలియుగాన
పూనె సత్యవ్రతసురూపమును కడంక. 162

ఆ. శౌనకాది మౌనిసంఘమ్ము తిలకించి
సూతుఁడిట్లుపల్కె ప్రీతితోడ
రామనాథశాస్త్రి ప్రథితసద్భక్తితో
సంతరించె దీని సత్యకరుణ. 163

శ్రీ సత్యనారాయణార్పితమస్తు

సింహావలోకనము

భారతీయ మోక్ష సాధనారోహణమునకు త్రివిధసోపానములు — జ్ఞానము, భక్తి, కర్మ. కర్మాచరణమున వ్రతదానములకత్యంతప్రాధాన్యము గలదు. హిందువుల కాచరణీయములైన వ్రతములలో శ్రీ సత్యనారాయణవ్రతము మిక్కిలి ప్రచారములో నున్నది. ఈవ్రత ప్రభావముకూడా ఆస్తిక మహాశయులకు ప్రత్యక్షసాక్ష్యమై అలరారుచున్నది. ఇది స్కాందపురాణాంతర్గత రేవాఖండములోని అయిదు అధ్యాయములుగల ఈవ్రతకథను నిర్వచనముగా సహజమృదుమధుర శైలిలో ప్రబంధరూపమున ఆంధ్రములోనికి శ్రీ రామనాథ శాస్త్రిచే అనువదింపఁబడినది.

స్కాందపురాణమును సంపూర్ణముగా తెనిగించుటకీ కవిచంద్రుఁడు పూనుకొన్నాఁడు. తదంతర్గతమైన కార్తిక మహాత్మ్యము రచనను నేను స్థాలీపులాకముగా చూచితిని. ఇది మూలమునకు స్వేచ్ఛానువాదమై, పాఠకులకు హృదయాహ్లాదమై, భక్తులమనోరథసిద్ధికి భాగ్యసంపాదమై, మంజులధ్వని నినాదమై, భగవత్ప్రసాదమై యొప్పుచున్నది.

గ్రంథముద్రణదోషములు కొన్ని దొర్లినవి. పాఠకులు పండితులు సవరించుకొని పఠింపఁ బ్రార్థితులని కవి మనవి.

— కవిపంచముఖ